# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక :161 | 09 శనివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



**కోల్‌కతా,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు.

మిగతా 12 లో

## దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు



**కొడంగల్,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.


మిగతా 12 లో



## కేంద్రం నిధులతోనే తెలంగాణ బండి నడుస్తోంది

### మోడీ సభను ప్రజలు విజయవంతం చేయాలి


### కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. వేల కోట్ల నిధులు ఇస్తుందని కేంద్రం హోం శాఖ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆ నిధులతోనే తెలంగాణ అంతో ఇంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకుంటే తెలంగాణ అభివృద్ధి చెందే అవకాశమే లేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోఆయన మీడియాతో మాట్లాడారు. దేశ రాజధాని నుంచి తాము నిధులు తెస్తుంటే.. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ సొమ్మును ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్మును వినియోగిస్తున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం మోదీ హైదరాబాద్ వస్తున్నారని వివరించారు. తమ నినాదం జై శ్రీరాం... జై తెలంగాణతోపాటు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే అని స్పష్టం చేశారు. జై శ్రీరాం.. జై తెలంగాణ నినాదాలతో పరేడ్ బహిరంగ సభ దద్దరిల్లుతుందని చెప్పారు.

## ఎస్సీలతో పాటు బుడగజంగాలకు సంక్షేమ పథకాలు



- వారందరికి గృహ వసతి కల్పించాల్సిందే
- ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు
- 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

ఎస్సీలకు కలిగే ప్రతి లబ్దిని బుడగ జంగాలకు వర్తింప చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు.

## తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు విమర్శలు మానితే మంచిది

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

## దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంది

### తెలంగాణ మాత్రం నెత్తిన పెట్టుకుంది

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల,మే8 (నేషనలిస్ట్ వాయిస్ )**



దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు. మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

### పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం

### సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి

### హజ్ యాత్రికుల బస్సులకు సిఎం రేవంత్ పచ్చజెండా

**హైదరాబాద్,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**



తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు.

## తమిళనాడు ఉత్కంఠకు తెర



- నేడు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతుల లేఖలతో గవర్నరర్తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం
- కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టివికె కూటమి బలం 120కి చేరిక..మద్దతుపై అనేక మెలికలు

**చెన్నై,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది.

## మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

- తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్
- తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం



**హైదరాబాద్,మే8(నేషనలిస్ట్ వాయిస్ )**

మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది.

# దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి - బెల్లంపల్లి ఏసిపికిరణ్ కుమార్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి8 మే (నేషనలిస్ట్ వాయిస్ )

బంగారు ఆభరణాల వ్యాపారులు,గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద కదలికలతో ఉన్న వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు.శుక్రవారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు,ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు,లాడ్జిల మేనేజర్లు, యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ,నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులకు లాడ్జిల్లో గదులు కేటాయించే సమయంలో,వారి ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నంబర్లను పరిశీలించిన అనంతరమే గదులు ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగలు బంగారాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు.బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలు,ఆభరణాల వ్యాపారులు తమ భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని అన్నారు. ఫైర్ సైరన్‌లను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తులను భద్రతా సిబ్బందిగా నియమిస్తే పూర్తి స్థాయి భద్రత కల్పించవచ్చని తెలిపారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేర సంఘటనలు జరిగిన తర్వాత ఫిర్యాదు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రాంతాన్ని నేరరహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్,బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్స రమేష్,బెల్లంపల్లి ఎస్ఐలు,బ్యాంకు మేనేజర్లు,గోల్డ్ షాప్ యజమానులు,లాడ్జ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.






# గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి

దండేపల్లి మండలం లక్ష్మీకాంతపురం గ్రామపంచాయతీ పరిధిలో గల బిక్కనగూడ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం అందించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆహారం అందించిన స్థానిక సర్పంచ్ చిలుకూరి మహేష్ అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వడానికి, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండే ఆహారం, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, పాలు మరియు గుడ్లను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఆహారాన్ని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవడం మంచిదాని అన్నారు ఈకార్యక్రమం అంగన్వాడీ టీచర్ ఉమా ఆయమ్మ లు మాజీ సర్పంచ్ కుడిమేత సోము గ్రామస్తులు పాల్గొన్నారు



# సంత రోజు కాల్వ శ్రీరాంపూర్‌లో ట్రాఫిక్ తాండవం

## రోడ్లన్నీ వాహనాల ఆక్రమణ.. ప్రజలకు నరకయాతన

పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోంది. సంత రోజు వచ్చిందంటే చాలు మండల కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసి ట్రాఫిక్ తాండవం సృష్టిస్తున్నాయి. బస్సులు, ఆటోలు, సరుకు వాహనాలు, ద్విచక్ర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు గంటల తరబడి రోడ్లపైనే ఇరుక్కుపోతున్నారు. సంతకు వచ్చే వాహనాలను నియంత్రించే వ్యవస్థ లేకపోవడంతో పరిస్థితి పూర్తిగా అదుపుతప్పుతోంది. ఆటోలు రహదారుల మధ్యలోనే నిలిపివేసి ప్రయాణికులను ఎక్కించడం, సరుకు వాహనాలు రోడ్లను ఆక్రమించడం వల్ల రాకపోకలు పూర్తిగా స్తంభిస్తున్నాయి. బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ట్రాఫిక్ మధ్య నెట్టుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అత్యవసర పనులపై వెళ్లే వారు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థలు పడుతున్నారు. సంత ప్రాంతంలో నడిచేందుకు కూడా స్థలం లేక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి వారం ఇదే పరిస్థితి కనిపిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు లేకపోవడం, పార్కింగ్ సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల సమస్య రోజురోజుకూ మరింత తీవ్రమవుతోందని స్థానికులు అంటున్నారు.సంత రోజుల్లో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, రహదారులపై అక్రమంగా వాహనాలు నిలిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# బిక్కనగూడలో ఆరోగ్య శిబిరం

## - మండుతున్న ఎండలకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సర్పంచ్ చిలుకూరి మహేష్

మంచిర్యాల జిల్లా మే-08(నేషనలిస్ట్ వాయిస్ . )

వేసవికాలం ముందస్తు జాగ్రత్తగా దండేపల్లి మండలం లక్ష్మీకాంతపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బిక్కిన గూడ లో స్థానిక సర్పంచ్ చిలుకూరి మహేష్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించగా స్థానికులు ఆరోగ్య పరీక్షలు ( బిపి మరియు షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించరు ) అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు మండుతున్న సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని నీరసం తల తిరుగుడు వంటి సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక ఆశ వర్కర్లను లేదా ఏఎన్ఎం లను సంప్రదించి సూచనలు తీసుకోవాలని అలాగే అత్యవసర పని ఉంటే తప్ప ఉదయం 10 తర్వాత బయటికి పోకూడదని బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వెంట తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆడాయి బిక్కు మాజీ సర్పంచ్ కుడిమేత సోము వైద్యఆరోగ్య సిబ్బంది మనోహర రాణి ఆశకార్యకర్త కుడిమేత కళావతి పాల్గొన్నారు



# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం!

## - ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

## - సుల్తానాబాద్ నూతన సీఐ రంజిత్ రావు

సుల్తానాబాద్, మే 8 నేషనలిస్ట్ వాయిస్



శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని సుల్తానాబాద్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పొన్నమనేని రంజిత్ రావు పేర్కొన్నారు. గతంలో సుల్తానాబాద్ లో విధులు నిర్వహించిన సీఐ సుబ్బారెడ్డి హైదరాబాద్ మల్టీ జోన్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, వరంగల్ జిల్లా శాయంపేటలో విధులు నిర్వహిస్తున్న రంజిత్ రావు శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యమన్నారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా మత్తు పదార్థాలలు గంజాయి వంటివి శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి, ఎలిగేడు, జూలపల్లి ఎస్ఐలు పి.చంద్రకుమార్, దీకొండ రమేష్, ఎస్. వెంకటేష్, సీహెచ్ సనత్ కుమార్, ఎల్.మధుకర్ తోపాటు సుల్తానాబాద్- 3ఎస్సై అశోక్ రెడ్డి, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# బట్టపూర్‌లో పశు వైద్య శిబిరం నిర్వహణ...

ఏర్గట్ల, మే 08, నేషనలిస్ట్ వాయిస్ ( ప్రతినిధి )

ఏర్గట్ల: మండలంలోని బట్టపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ సంబంధిత చికిత్స శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్, ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ప్రారంభించారు.అనంతరం మండల పశువైద్య అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడంతో పాటు, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఉచితంగా కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు, గడ్డి విత్తనాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి. నరేందర్, పశు వైద్య సిబ్బంది స్వప్న, మధుకర్, భూమారెడ్డి, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.







# ఏర్గట్లలో 12న ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ రుణాల ఎంపికలు

ఏర్గట్ల, మే 08: నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)

ఏర్గట్ల : మండలంలోని ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడింది. 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల ఎంపిక ప్రక్రియను ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆ రోజు ఉదయం 10:30 గంటల నుంచి అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఎంపిక ప్రక్రియలో స్థానిక తహసీల్దార్‌తో పాటు ఎస్బీఐ, టీజీబీ, కెనరా బ్యాంకుల మేనేజర్లు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొని లబ్ధిదారులను ఖరారు చేస్తారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ వెంట విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు దరఖాస్తుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలని ఎంపీడీఓ సూచించారు. సకాలంలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఏర్గట్ల ప్రభుత్వ స్కూల్‌లో 'వేసవి విజ్ఞాన శిబిరం'...

ఏర్గట్ల, మే 08: నేషనలిస్ట్ వాయిస్ ( ప్రతినిధి )

ఏర్గట్ల మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణచారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు.ఈ శిబిరంలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఏర్గట్ల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు కూడా ఈ శిబిరానికి హాజరుకావచ్చని ఆయన స్పష్టం చేశారు. పదిహేను రోజుల పాటు సాగే ఈ శిక్షణలో విద్యార్థులకు సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి కళలతో పాటు కథలు చెప్పడం మరియు చదరంగం వంటి మెదడుకు మేత వేసే అంతర్గత క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శిబిరానికి హాజరయ్యే విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందజేస్తామని ప్రధానోపాధ్యాయుడు వెల్లడించారు. కేవలం వంద మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తున్నందున, ఆసక్తి గలవారు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కోసం ప్రధానోపాధ్యాయుడు కృష్ణచారిని నేరుగా సంప్రదించాలని సూచించారు.



# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి, బండి సంజయ్ పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## - బహిరంగ క్షమాపణ చెప్పాలి!! - జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి

**సుల్తానాబాద్ మే-08 నేషనలిస్ట్ వాయిస్**


సుల్తానాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ పై వ్యక్తిగతంగా దూషిస్తూ, మాన హీనంగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనం అని, కేవలం వార్తల్లో ప్రముఖంగా కనిపించాలనే ఉద్దేశ్యంతో నోటికి అదుపు లేకుండా కోతి కళ్ళు తాగిన విధంగా వ్యవహరించారని, శాసన సభ్యుడు అనే ఇంగిత జ్ఞానం లేకుండా పిచ్చోడిల తల తోక లేకుండా మాట్లాడారని, కరీంనగర్ శాసన సభ్యుని క్యాంపు కార్యాలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమావేశం తన సొంత పార్టీ కార్యాలయం లో మాట్లాడినట్టు మాట్లాడటం కౌశిక్ రెడ్డి మానసిక స్థితిని తెలియచేస్తుందని విమర్శించారు. ఇక నైనా కౌశిక్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే వారిని ప్రజల్లో తిరగకుండా చేస్తామని, కార్యకర్తల సహనాన్ని పరీక్షించ వద్దని , లేకుంటే వారిని బట్టలు ఊడతీసి బండి సంజయ్ అభిమానులు, కార్యకర్తలు తరిమి కొడతారని హెచ్చరించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యుల మెప్పు పొందేందుకు కౌశిక్ రెడ్డి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని, బిసి బిడ్డ ఎదుగుదల జీర్ణించుకోలేక బిసిల మీద తన విషాన్ని కక్కుతున్నారని మళ్ళీ పునరావృతం అవుతే వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని తెలియచేశారు..ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండ శంకరయ్య, బండారిలత ఇనుగాల శ్రీనివాస్,ఎలవేనీ తిరుపతి, బెజ్జంకి దిలీప్, వడ్లకొండ శశివర్ధన్, మనోహర్, ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య,కొల్లూరి కుమార్, దాసరి చందు, శేఖర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు...



# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా పెరక సంఘం నాయకులు

**మే-08(మంచిర్యాలజిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి )**

మంగళవారం రాత్రి లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లిలో ఈదురు గాలుల తో కురిసిన భారీ వర్షాలు లకు గోడ కూలి రైతులు తండ్రి కొడుకులు తనుగుల నాగరాజు మరియు అభిరామ్ మరియు ముత్యంపేటకు గ్రామానికి చెందిన నెల్కి లచ్చన్న కోత్తురు గ్రామానికి చెందిన గుండారపు వెంకటేష్ (రజక ) అకాల మరణం చెందినారు, వీరి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి అనంతరం పెతిక సంగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ బొడ్డు శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు మరియు పెతిక కుల సోదరా సోదరి మణులతో కలసి మృతుల కుటుంబలను పరామర్శించి వారికి పెతిక సంగం అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యం నింపారు, మరణించిన వారికి ఒక్కొక్కరికి 5,000/ రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బొడ్డు శంకర్ చుంచు రాజ్ కిరణ్, పెట్టెశీ స్వరూప లక్ష్మణ్, సింగతి మురళి, పయ్యావుల ముని, బియ్యల లక్ష్మణ్, సంగ మనయ్య కారుకూరి చెంద్రమౌళి, వడ్డే రాజమౌళి, నెల్కి మల్లన్న, లశెట్టి కమలాకర్,బియ్యల సతయ్య, అత్తే సరోజ, అక్కల లక్ష్మి, కర్రే ఉమా, రజిని, మోట పలుకుల గురువన్న, ముత్తె రాజన్న, గోపే అశోక్, ఇగ్గడి శ్రీనివాస్, అంకతి కిషన్, పెట్టెం తిరుపతి, ఎంబడి రమేష్, తోట సాగర్, నల్లపు పోచన్న, హరీష్, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు,



# ఇలేగాం గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్...**

భైంసా మండలం లోని ఇలేగాం గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయల ధర, బి గ్రేడ్ కు 2369 రూపాయల ధర ఉంటుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పంట ను వెనువెంటనే కొనుగోలు చేపట్టి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారం తో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం, వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించినందుకు ఆమె ధన్యవాదములు తెలిపారు.. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వి. డి. సి. అధ్యక్షులు రత్నాకర్, మాజీ సర్పంచ్ ఉప్పు జ్యోతి దత్తాత్రి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఐకెపి అధికారులు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు...



# చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం!! ఎమ్మెల్యే మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం అందించి, వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించి, చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు శుక్రవారం నాగవరం శివారులోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకార రైతులకు అనేక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు అన్ని రకాలుగా సహకారం అందించి, వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించి, చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. చేపల్లో అత్యధికంగా ప్రోటీన్ ఉండడం కారణంగా వైద్యులు చేపలు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సిఫారసు చేస్తున్నారని తెలిపారు ఈ క్రమంలో జిల్లాలో అందరికీ మంచి చేపలను అందించేలా చర్యలు చేపడతామన్నారు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మత్స్యకారులు చేపల విక్రయాలు చేసుకునేందుకు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏమున్నా తమను సంప్రదించవచ్చని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మత్స్యకారులకు మొబైల్ వాహనాలు, సబ్సిడీ అతి తక్కువ వడ్డీ రేటు తో రుణాలు సహా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.అదేవిధంగా వనపర్తి నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించుకునేందుకు సహకరిస్తామని తెలిపారు. నల్ల చెరువు కట్ట టూరిజానికి హబ్ మాదిరి కానుందని ఇప్పటికే ఓపెన్ జిమ్ సహా ప్రజలకు కావాల్సిన పలు సౌకర్యాలు అక్కడ ఉన్నాయని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులకు పెద్దపీట వేయాలని ఆలోచనతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రివర్గంలో చోటు కల్పించి సమన్నత స్థానం ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు దిగుబడి పెంచుకునేందుకు మెలకువలు తెలుసుకోవాలని సూచించారు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మస్యకారులకు అతి



తక్కువ వడ్డీతో రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు చేపలు విక్రయించుకోవడానికి అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ అవగాహన కార్యక్రమానికి పెబ్బేరు ఫిషరీస్ కళాశాల నుంచి వచ్చిన ప్రొఫెసర్ల నుంచి రైతులకు ఏమైనా సలహాలు సూచనలు కావాలంటే తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్పేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన మహిళా పారిశ్రామిక సహకార సంఘానికి ధ్రువపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మత్స్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవానంద్, సిఎస్సి ప్రతినిధి మాలిక్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లాలోని మస్యకార సహకార సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ లో యోగా కార్యక్రమం

**వరంగల్ మే 8,నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ లో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమాన్ని తెలుగులో, మే 13 నుండి 19 తేదీ వరకు వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాచీన యోగశాస్త్రాల సారం అయిన ఇన్నర్ ఇంజినీరింగ్ మనిషి సంపూర్ణ క్రియాశీలతకు బాటలు వేసి, ఆనందదాయకమైన జీవితానికి దోహదపడుతుందని వారు తెలిపారు.కార్యక్రమం జరుగు స్థలం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ ,ఎం జి రోడ్డు , కొత్తవాడ, వరంగల్ సమయాలు సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటలవరకు అదేవిదంగా సాయంత్రం 6 గం. నుండి 9 వరకు మరియు ఆదివారం రోజు ఉదయం 6 గం. నుండి సాయంత్రం 6 గం. ల వరకు. రిజిస్ట్రేషన్ తప్పనిసరి.ఉచిత పరిచయ కార్యక్రమం సమయాలుమే 12 వ తేదీ సాయంత్రం 6గంటల నుండి 7 గంటల ల వరకు మే 13వ తేదీ రోజు ఉదయం మరియు సాయంత్రం 6 గంటల నుండి 7గంటల వరకు . దీనికి అందరూ ఆహ్వానితులే. ఆసక్తి గలవారు https://isha.co/iewgl లో లాగిన్ అయి మరింత సమాచారం తెలుసుకుని, నమోదు చేసుకోవచ్చు. సందేహాలకు 7032458118,04041896666 నంబర్లను సంప్రదించండి..

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ: చిట్కుల్ 6,7 వార్డుల్లో ప్రజా సమస్యలపై చైర్‌పర్సన్ పరిశీలన

**పటాన్చెరు /నేషనలిస్ట్ వాయిస్ :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని 6 మరియు 7వ వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మోటే సుమలత శ్రీకాంత్ గారు సమగ్రంగా పరిశీలించారు. శుక్రవారం స్థానిక ప్రజలతో ప్రత్యక్ష సమావేశమై, వారి సమస్యలను తెలుసుకున్నారు.

**డ్రైనేజ్, తాగునీరు, రోడ్ల సమస్యలు**

సమావేశంలో ప్రజలు డ్రైనేజ్ వ్యవస్థలో లోపాలు, తాగునీటి సరఫరాలో అక్రమాలు, రోడ్లు దెబ్బతినడం వంటి ముఖ్య సమస్యలను వెల్లడించారు. వర్షాల సమయంలో నీటి నిల్వలు, కాలుష్యం, తాగునీటి కొరత వంటి అంశాలపై తీవ్రంగా ఫిర్యాదు చేశారు. రోడ్లు పగిలే పరిస్థితి వల్ల ప్రయాణదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

**త్వరిత పరిష్కారానికి హామీ**

సంబంధిత వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుల సాంగత్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. "ప్రజల సమస్యలు మా ముఖ్య ఆత్మీయత. అవసరమైన నిధులు, చర్యలతో త్వరలోనే పరిష్కారం కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు తమ సహకారం అందించారు.

**స్థానిక ప్రజల ఆశలు**

ఈ సమీక్ష ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని రేకెత్తించింది. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ నాయకత్వంలో గ్రామీణ సమస్యల పరిష్కారానికి కొత్త ఉత్సాహం కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.







# శంకరపట్నంలో రోడ్డు ప్రమాదం - యువకుడికి తీవ్రంగా గాయాలు

**శంకరపట్నం మే 8**

**(నేషనలిస్ట్ వాయిస్ ) :**



శంకరపట్నం మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంబల్పూర్ గ్రామానికి చెందిన మొలుగూరి సిద్ధార్థ్ అనే యువకుడు కేశవపట్నం బస్టాండ్ నుంచి స్థానిక అంబేద్కర్ కూడలి వైపు తన సోదరుని లగేజీ తీసుకుని నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి కర్రల లోడుతో వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సిద్ధార్థ్ తీవ్రంగా గాయపడగా, ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలు, లారీ వివరాలు తదితర అంశాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షం లో

**తొర్రూరు మే 08 (నేషనలిస్ట్ వాయిస్ )**

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిఅన్నారు.తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ అల్లంనేని అనిల్ రావు, కోమాల్ల రఘువీర్ రావులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్.పొనుగోటి.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సుస్థిర పాలనకు ఆకర్షితులైన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని గుర్తు చేశారు.ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు,సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు హామీ నిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రెవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రజా ప్రభుత్వంలో అందుతున్నట్లు తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని తెలిపారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదని, రూ.2 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులుపురోగతిలో ఉన్నాయన్నారు. పార్టీ లో చేరిన వెలికట్టే ఉపసర్పంచ్ అనిల్రావుమాట్లాడుతూ.. ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో వెలికట్టలో కాంగ్రెస్ను,బలమైనశక్తిగా, నిలబెడతామని తెలిపారు. అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యమని నమ్మి కాంగ్రెస్ లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోమాళ్ళ దామోదర్ రావు, వార్డు సభ్యుడు వీరమనేని రమేష్ రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సకల సదుపాయాలతో రూపొందించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి!!

## - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంతంలో నూతనంగా సకల సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ అస్యూరెన్స్ కార్యాలయాన్ని శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయం పూర్తి అయి దాదాపు సంవత్సరం పైగా అవుతున్నప్పటికీ షాపుల అద్దె ఎక్కువగా ఉండటంతో షాపులు తీసుకోడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాలేదన్నారు. పరిస్థిని గమనించి జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని నిర్ణయించిన రేట్లలో సగానికి తగ్గించి ప్రతిపాదనలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు పంపించగా అట్టి ప్రతిపాదనలు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమీకృత మార్కెట్ లో షాపులు పొంది ప్రార్భోత్సవాలు చేసుకున్న రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమీకృత మార్కెట్ సముదాయంలో ఇంకా డిమాండు ఉందని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన వారందరికీ షాపులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమీపంలో ఉన్న టౌన్ హాల్ ను సైతం వినియోగంలోకి తీసుకువస్తామని అదేవిధంగా దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో బంగారు షాపులను నిర్మించి ఇక్కడే గోల్డ్ బజార్ ఏర్పాటుకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం కొన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వ భవనాల్లోకి మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుండి నిరుపయోగంగా పడిఉన్న సమీకృత మార్కెట్ సముదాయాని ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల షాపు ధరలు



తగ్గించి లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. బిగ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న షాపులకు డిమాండు ఉంటుందనీ కానీ పై అంతస్తులో తీసుకోడానికి ఎవరు ఇష్టపడరు అన్నారు. అందుకే పై అంతస్తులో రిజిస్ట్రేషన్ శాఖ పెట్టడం వల్ల డిమాండు పెరిగి అన్ని షాపులకు డిమాండు పెరిగిందన్నారు. పట్టణం మధ్యలో సమీకృత మార్కెట్ ఉండటం చాలా బాగుందని తెలిపారు. గత పాలకులు అసంపూర్తిగా వదిలిన భవనానికి దాదాపు 23 లక్షలు అదనంగా ఖర్చు చేసి ట్రాన్స్ ఫార్మా సైతం ఏర్పాటు చేసి నేడు వినియోగంలో తెచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఫణీంద్ర, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో అదుపు తప్పిన ఆటో బోల్తా క్షతగాత్రులకు ఝాన్సీ రెడ్డి పరామర్శ

**జనగామ జిల్లా, మే08(నేషనలిస్ట్ వాయిస్ ):**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామ పరిధిలో అదుపు తప్పిన ఓ ఆటో బోల్తా పడిన ఘటన శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణం చేస్తున్న పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. అదే సమయంలో అటు వైపు నుంచి పాలకుర్తిలో కార్యక్రమాల అనంతరం పెద్దవంగర వైపు వెళ్తున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రమాదం సంఘటనను పరిశీలించారు. వెంటనే ఘటనా స్థలంలో ఆగిన ఝాన్సీరెడ్డి ప్రమాద తీవ్రతను పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించారు. గాయపడిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం అందించారు. పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో ప్రతినిత్యం పర్యటిస్తూ ప్రజల యోగ క్షేమాలు ప్రజాసమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా పరిష్కరించడంలో ఝాన్సిరెడ్డి ప్రత్యేక చొరవతీసుకోవడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



# జిల్లా కోర్టులో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని తెలిపారు. అనంతరం సీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్, సెక్రటరీ సుంకే దేవకిషన్, కాంగ్రెస్ లీగల్ జిల్లా కన్వీనర్ కొత్తకొండ శంకర్, మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, లింగంపల్లి శ్రీకాంత్, కోల ప్రభాకర్, సీనియర్ న్యాయవాదులు బద్దం నరసింహారెడ్డి, కూర శ్రీనివాస్ రెడ్డి, అజయ్ చక్రవర్తి, శంకర్, వేణుగోపాల్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన పంటా నెలపాలు తక్షణమే రైతులను ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన తెరాస పార్టీ డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 8**



అకాల వర్షం ఈదురు గాలులు తో తంగాళ్లపల్లి మండలం గోపాల్రావుపల్లి. గ్రామ రైతులకు తీవ్రంగా నష్టం జరిగింది అని తెలంగాణ రక్షణ సేన. తెరాస పార్టీ రాజన్న సిరిసిల్ల నాయకులు గుంటుక సంపత్ అన్నారు కొనుగోలు కేంద్రంలో వున్నా ధాన్యాన్ని ప్రభుత్వం త్వరతగిన కొనుగోలు చేసి పంట నష్టపోయిన రైయితులను ప్రభుత్వం ఆదుకోవాలని అయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పనికి మాలిన హామీ లు ఇచ్చి గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం రైయితులను ఆదుకొనిచేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ మాటలకే పర్మితం తప్ప చేతకాని ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి ఇవ్వక పోతే తెలంగాణ రక్షణ సేన తెరాస . పార్టీ తరపున పెద్ద ఎత్తున రైతులకు న్యాయం జరిగేదాకా పోరడు తమని. తెలంగానా రక్షణ సేన తెరాస పార్టీ. రాజన్న సిరిసిల్ల నాయకులు గుంటుక సంపత్ డిమాండ్ చేసారు

# మున్సిపల్ ఎన్నికలలో బిజెపి , బిఆర్ఎస్ కలిసి పనిచేశారు

- నగర పాలక సంస్థలో బిజెపి బీఆర్ఎస్ రెండు రహస్య ఒప్పందాలతో ప్రజలను డైవర్ట్ చేస్తున్నారు.
- మేయర్ ఎన్నిక సమయంలో ఈ రెండు పార్టీల మధ్యలో కొట్ల రూపాయలు చేతులు మరినాయి.
- బిజెపి. బీఆర్ఎస్ పార్టీల నాటకాలను కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారు. దాడులతో ప్రజలను డైవర్ట్ చెయ్యాలని చూస్తున్నారు.
- కరీంనగర్ లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తే ప్రజలు తిరుగుబాటుతారు.
- గుంజపడుగు హరిప్రసాద్ తెలంగాణ రక్షణ సేన (TRS) జిల్లా అధ్యక్షుడు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ రెండు కూడ కరీంనగర్ ఉన్న మంచి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ౧=హా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. బీజేపీసా బిఆర్ఎస్ రెండు పార్టీల నాయకులు కరీంనగర్ లో కుమ్మకై ప్రజలను దృష్టిని మరల్చడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఈ రెండు పార్టీల నాయకులు ఒకటై మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలతో పాటు మొన్న జరిగిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలలో కూడ ఒకరికి ఒకరు పూర్తిగా సహకరించుకున్నారు. ఇప్పుడు మళ్ళీ విళ్ళు దొంగ నాటకాలు ఆడుతూ ప్రజలు దృష్టిని మళ్ళీంచాడానికి విమర్శలు చేసుకుంటూ, ఇష్టం వచ్చినట్లు తిట్టుకుంటూ దాడులు చేసుకుని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో రెండు పార్టీల మధ్యలో కోట్ల రూపాయలు చేతులు మారిన విషయం బహిర్గతం కావడంతో ఈ రెండు పార్టీల నాయకులు పరస్పర దాడులు చేసుకుంటూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన ౧=హా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాటకంలో భాగంగానే కరీంనగర్ లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి కుమ్మకు రాజకీయలకు కరీంనగర్ లో తావులేదని. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల మద్దతుతో ముందుకు పోవాలి గాని ఇలా భౌతిక దాడులకు కుమ్మకు రాజకీయలకు స్థానం లేదని రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమని ప్రజల కోసం పనిచేసే పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా, హుందాగా వ్యవహరించాలని వ్యక్తిగత విమర్శలకు, భౌతిక దాడులకు తావులేదన్నారు కానీ బిఆర్ఎస్ పార్టీ మరియు బిజెపి నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం మంచి పరిణామం కాదని భవిష్యత్ లో ఈ రెండు రాజకీయ పార్టీలకు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ౧=హా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# మే 10న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

## బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 8**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి పాత్రికేయ మిత్రులతో సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మే 10, 2026న తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా సుమారు రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు పలు ప్రాజెక్టులను తెలంగాణ ప్రజలకు అంకితం చేయనున్నారని తెలిపారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇప్పటికే అనేక ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశంలో తెలంగాణకు మరిన్ని ప్రాజెక్టులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. రైల్వే రంగంలో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ.85,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పలు ప్రాజెక్టులు 90 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. మిగతా పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్ యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, భూసేకరణ పూర్తికాగానే పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్ల నిధులను ఆమోదించడం తెలంగాణ గిరిజన సమాజానికి గొప్ప వరమని పేర్కొన్నారు. చివరగా, మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, మేధావులు, కార్యకర్తలు, యువత, విద్యావంతులు మరియు అన్ని వర్గాల ప్రజలను కోరారు. భారీ సంఖ్యలో సభకు హాజరై తెలంగాణ అభివృద్ధికి తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ జిల్లా ఉప అధ్యక్షులు శీలం రాజు జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు గజబింకర్ చందు ఉరవగొండ రాజు ఎర్రం విజయ్ వంతడుపుల సుధాకర్ సారంపల్లి ఉపసర్పంచ్ సిరిసిల్ల వంశీ సందేవేణి రాజు సురేష్ వంగ అనిల్ భాను కుమార్ అరవింద్ పాల్గొన్నారు



# ఖమ్మం లో ప్రపంచ తలసేమియా దినోత్సవం

## ప్రజలకు తలసేమియా అవగాహన సదస్సు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

శుక్రవారం ఖమ్మం జిల్లా పివిలిన్ గ్రౌండ్ లో ప్రపంచ తల సేమియా దినోత్సవ సందర్భంగ శ్రీ రక్షహాస్పిటల్ అధినేత .గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు మరియు ఖమ్మం జిల్లా ప్రజలకు తల సేమియా అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూరపాటి పిల్లల హాస్పిటల్ అధినేత కూరపాటి ప్రదీప్ , వాకర్స్ అసోసియేషన్ బృందం, లయన్ క్లబ్ బృందం, డాక్టర్స్,మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.




# పువాళ్ళ దుర్గా ప్రసాద్ కి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన బెల్లం వేజెండ్ల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

స్తంబాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా)చైర్మన్ గా ఎన్నికైన పువ్వాళ్ళ.దుర్గా ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాలగంగాధర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ చౌదరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కొండూరి ఉదయ్ కుమార్ ,యాండ్లపల్లి తరుణ్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న సూర దేవరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 8**

సిరిసిల్ల పట్టణం వీలిన గ్రామం చంద్రంపేట వార్డులో గృహప్రవేశం. కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు సూర నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు లిఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచితం కరెంటు అందిస్తున్నామని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం గాని అనేకమైన పథకాల అందిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని అన్నారు.. ఇందిరమ్మ వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లోకల్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాసు కత్తెరపాకి ఎల్లయ గుడిసెట్టి బాలరాజు నూనె త్రివేణి సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# మే 10న భాగ్యనగరానికి కదలిరండి

ఖమ్మం నుంచి సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలు.. భారీ ఏర్పాట్లు.

అక్రమ వలసలకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్.

అంబేద్కర్ ఆశయ సాధనే మోదీ లక్ష్యం.

దేశ భద్రతను పణంగా పెడుతున్న విపక్ష నేతలు.

దళిత సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం.

మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిల వెంకట్.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 08.**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను చారిత్రాత్మక విజయవంతం చేయాలని, అక్రమ వలసలకు కొమ్ముకాస్తున్న విపక్షాల కుటిల రాజకీయాలను తుదముట్టించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిల వెంకట్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు ఉత్సాహంగా ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణ గడ్డపైకి వస్తున్నారని, ఈ నెల 10వ తేదీ ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని అభివర్ణించారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ చారిత్రాత్మక సభకు ఖమ్మం జిల్లా నుంచి దళిత సోదరులు, జాతీయవాదులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని, ముఖ్యంగా దళితుల సంక్షేమం కోసం కేంద్రం అనేక పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే సమయంలో జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఖమ్మం జిల్లా ప్రస్తుతం అక్రమ వలసదారులకు అడ్డాగా మారుతోందని, గత మంత్రులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రోహింగ్యాలకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించి దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అజయ్ కుమార్‌ను 'అజయ్ ఖాన్'గా సంబోధిస్తూ, అక్రమ వలసదారులకు ఆయన పూర్తి మద్దతు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే దేశద్రోహ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని, దీనివల్ల జిల్లాలో స్లీపర్



సెల్స్ కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీరును తప్పుబడుతూ, కాంగ్రెస్ అంటే ముస్లిం పార్టీ అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాలను తరిమికొట్టిన తరహాలోనే, తెలంగాణలోనూ బీజేపీ అక్రమ వలసలను అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తోందని నేతలు ఉద్ఘాటించారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు అంబేద్కర్ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించారని, చేతివృత్తుల వారి కోసం విశ్వకర్మ యోజన వంటి పథకాలు మోదీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకుని చేస్తున్న 'బానిస రాజకీయాలను' ఎస్సీ మోర్చా తీవ్రంగా ఖండించింది. బీజేపీ రాష్ట్ర నేత బండి సంజయ్ వంటి మచ్చలేని నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సమాజం సహించదని జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బోయల వెంకట్ హెచ్చరించారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని, ప్రజలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. సికింద్రాబాద్ సభకు వెళ్లే ప్రజల కోసం జిల్లా నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నేతలు వెల్లడించారు. ఎర్రుపాలెం నుంచి సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలు అందుబాటులో ఉంటుందని, ఈ రైలు ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఖమ్మం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో తరలివచ్చి మోదీకి ఘనస్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. దేశ రక్షణ, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని మోదీకి అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కోటమర్తి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్ , రజనీ రెడ్డి, మంద సరస్వతి , నక్కల రవి గౌడ్,శ్రీరామనేని మణి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులపై వివక్షకు వ్యతిరేకంగా సమ్మేళనం

ఈనెల 12న కరీంనగర్‌లో భారీ సభ.. పాల్గొననున్న మందకృష్ణ మాదిగ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 8**

దళిత క్రైస్తవులపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్న "దళిత క్రైస్తవుల హక్కుల సమ్మేళనం"కు పెద్ద ఎత్తున హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రైస్తవులు అందరూ కుల, మత భేదాలు లేకుండా సభకు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఎస్సీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన క్రైస్తవులు ఉన్నప్పటికీ, ముఖ్యంగా ఎస్సీ క్రైస్తవులపైనే వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది మత కల్లోలాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దళిత క్రైస్తవుల హక్కులను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే దళిత క్రైస్తవుల హక్కులను అణగదొక్కే కుట్ర చేస్తోందని విమర్శించారు. దళిత క్రైస్తవులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు పరిధిలో వచ్చిన జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. "మన హక్కులను మనమే కాపాడుకోవాలి.. అందరం ఒక్కటిగా పోరాడుదాం" అని సభ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బులుమల్ల జీవన్ ఇండియా ప్రెసిడెంట్. కుమ్మరి రాజేష్. పసుల ప్రసాద్. అక్కనపెల్లి అహరోను. ఏంటిది . జింక పాల్. దాసరి జోసెఫ్. బండి డేవిడ్. దుబ్బల ఆనందం. గద్దల కిషన్. మచ్చ నర్సింగం. సదిమెల శోభారాణి. ఎనగందుల బిక్షపతి. ఆవునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు




# ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 8**

ఎస్సీ సెల్ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్సీ సెల్ కార్యవర్గాలను రద్దు చేసిన దరిమిలా నూతన కార్యవర్గాల నియామకం కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని డిసిసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుని నియామకం కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులుగా కొరివి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపునిచ్చేలా అధ్యక్ష నియామకం ఉంటుందని తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మూడు సంవత్సరాల కు పైగా పనిచేసిన అనుభవం, నిబద్ధతగా పనిచేసిన వారిని గుర్తించి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఈనెల 10వ తారీఖు వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆకునూరు బాలరాజు, జిల్లా ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మేకల కమలాకర్, పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మం పట్టణంలో నూతన రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రారంభం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

శనివారం నాడు ఖమ్మం పట్టణంలో 53 వ డివిజన్ లో ఎన్ ఎస్పీ క్యాంప్ నందు నూతనంగా నిర్మించిన కృష్ణ శిల ( రాతి దేవాలయం ) తో సువర్ణ సహిత శ్రీ పార్వతీ సమేత రామ లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రారంభానికి సిద్ధమైంది విగ్రహ ప్రతిష్ట సమయం ఉదయం 10:44 గంటలకు యంత్ర స్థాపన విగ్రప్రతిష్ట కార్యక్రమం కలదు మధ్యాహ్నం 10:30 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు కలవు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఇట్టి కార్యక్రమాన్ని విజయంతం చేయవలసింది ప్రార్థన



# రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం జన్మదిన సంబరాలు

జువ్వాడి భవన్ లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**నేషనలిస్ట్ వాయిస్ :కోరుట్ల, మే 8:**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సంబురాలు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కేక్ కట్ చేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకొని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ వైఎస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, నాయకులు ఎతిరాజం నర్సయ్య, అశోక్, నజ్జు, వెంకటేష్ గౌడ్, భూస రాజేశ్వర్, కృష్ణారెడ్డి, సైదు గంగాధర్, పడాల లచ్చన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేరళం అడిషనల్ డీజీపీగా నియమించబడ్డ లక్ష్మణ్ నాయక్ కు సన్మానం

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 8.**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలానికి చెందిన ఐపీఎస్ అధికారి గుగులోతు లక్ష్మణ్ నాయక్ అరుదైన గౌరవం పొందారు. 1997 ఐపిఎస్ బ్యాచ్ చెందిన గుగులోత్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం కేరళం రాష్ట్ర అడిషనల్ డీజీపీగా పదోన్నతి పొందిన సందర్బంగా బయ్యారం మండలానికి చెందిన పిఆర్టీయు మండల నాయకులు గుగులోత్ రామారావు,సర్పంచ్ పండు నాయక్, భూక్యా రమేష్ రాథోడ్,రవికుమార్, తరుణ్ లు అడిషనల్ డీజీపీ లక్ష్మణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి పొరుగు రాష్ట్రంలో ఉన్నత పదవి చెపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.





# సమగ్ర కుల గణన ఏది?

కేంద్ర క్యాబినెట్ ను ప్రశ్నిస్తున్నాం

TRS ( D) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**(నేషనలిస్ట్ వాయిస్ ) మే 08, పినపాక ప్రతినిధి.**

పినపాక :జాతీయ జన గణనలో సమగ్ర కుల గణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ గత ఏడాది తీసుకున్న నిర్ణయం ఏమైనదని టిఆర్ఎస్ ( డి) ప్రశ్నిస్తుంది. దేశవ్యాప్తంగా చేపడుతున్న తొలి దశ కుటుంబాల లెక్కింపులో ఓబీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించట్లేదని ప్రశ్నిస్తున్నాం. ఈ సందర్భంగా టిఆర్ఎస్( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోటా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల ను 42 శాతం పెంచుతూ ఏకగ్రీవ ఆమోదముతో చేసిన చట్టాన్ని గత ఏడాదిగా ఆమోదించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా బిసి, ఎస్సి, ఎస్టి రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎందుకు ఎత్తివేయట్లేదని అదేవిధంగా పదకొండు ఏళ్ల పరిపాలనలో 80 కోట్ల మంది బీసీల సంక్షేమానికి వీలుగా ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు,నరాల సత్యనారాయణ నిలదీశారు. దేశంలోని ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎందుకు పెంచట్లేదని ప్రశ్నించారు.



# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియమితులైన ఎం.డి ఖాదర్ అలీ(ఖాదర్ బాబా) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.డి ఖాదర్ అలీ(ఖాదర్ బాబా)ను మంత్రి తుమ్మల శాలువ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఘోర రోడ్డు ప్రమాదం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి**

**మే 8**

సిరిసిల్ల బైపాస్ రోడ్డు పై కారు బైక్ ఢీ కొని సంఘటన స్థలంలోనే బైక్ పై ఉన్నవ్యక్తి మృతి, స్థానికులు చూసి అలువాల అంజయ్య గా ఇతను సిమెంట్ బ్రిక్స్ నిర్వహిస్తాడని స్థానికులు తెలిపారు, సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# బెంగాల్ గెలుపుతో దేశంలో తిరుగులేని శక్తిగా బిజెపి

- తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం...

- 10 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లోజరిగే ప్రధాని మోదీ సభను జయప్రదం చేయండి..

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర....

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బిజెపి విజయం చారిత్రకమని , బెంగాల్ ఎన్నికల ఫలితాల కోసం దేశంతో పాటు ప్రపంచమే ఉత్కంఠతతో ఎదురు చూసిందని, బెంగాల్లో బిజెపి భారీ విజయంతో దేశంలోనే తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, యూటి ఎన్నికల్లో బిజెపి, ప్రధాని మోదీ పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం తోనే స్పష్టమైన ఫలితాలు వచ్చాయన్నారు. ముఖ్యంగా అస్సాం, పుదుచ్చేరిలో హ్యాట్రిక్ విజయం సాధించడం, పశ్చిమబెంగాల్లో చారిత్రక విజయాన్ని అందుకోవడం, కేరళలో మూడు సీట్లు గెలుచుకోవడం , ఆయా రాష్ట్రాల్లోబిజెపికి ఓటింగ్ శాతం గణనీయంగా పెరగడం హర్షనీయమన్నారు. ప్రధాని మోదీపాలనే దేశానికి రక్ష అనే భావన ప్రజలందరిలో ఉందని , అందుకే దేశవ్యాప్తంగా ఏ ఎన్నిక జరిగిన బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నో దశాబ్దాలుగా పశ్చిమబెంగాల్ దుర్మార్గపు పార్టీల చేతుల్లో , అధికారంలో బంధి అయ్యిందని , నేడు ఆ పార్టీల కబంధహస్తాల నుండి పశ్చిమబెంగాల్ కు విముక్తి లభించి , బిజెపి అధికారంలోకి రావడంతో ప్రజలంతా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పశ్చిమబెంగాల్లో అధర్మం అంతమై ధర్మం గెలిచిందన్నారు. తెలంగాణలో 10 పదేళ్లు బిఆర్ఎస్ అరాచక, దుర్మార్గ పాలన కొనసాగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో కొనసాగుతుందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కంటే స్వప్రయోజనాలే ముఖ్యంగా గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేశాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. 10న ప్రధాని మోదీ తెలంగాణపర్యటన సందర్భంగా రాష్ట్రంలో రూ. 7823 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దిశా, దశ మార్పు బిజెపి, ప్రధాని మోదీ తోనే సాధ్యమన్నారు. పరేడ్ గ్రౌండ్లో జరిగే ప్రధాని మోదీ సభ తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారబోతుందన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం మొట్టమొదటిసారిగా హైదరాబాద్ పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో, అనంతరం పరేడ్ గ్రౌండ్ నిర్వహించనున్న జనాగ్రహ సభను జయ ప్రదం చేయడానికి బిజెపి శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పట్టణంలో అవగాహన ర్యాలీ .

**తొర్రూర్ మే 8 (నేషనలిస్ట్ వాయిస్ )**

అంతర్జాతీయ తల సేమియా దినోత్సవం సందర్భంగా ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూర్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ, "తలసేమియా రహిత భారతదేశం" సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తల సేమియా ఒక వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తు పరీక్షలు మరియు అవగాహన ద్వారా దీనిని నివారించవచ్చని తెలిపారు.అలాగే తలసేమియా వ్యాధి లక్షణాలైన రక్తహీనత, అలసట, బలహీనత, పిల్లల్లో ఎదుగుదల లోపం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. ప్రజలు వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవాలని,సూచించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ మేరాజ్, డాక్టర్ నందనదేవి, డాక్టర్ మానస, డాక్టర్.ప్రియాంక,సూపర్వైజర్స్,మంక్తియ,శ్రీనివాస్,పొడి ఏం ఎస్ నర్సింగ్ ఆఫీసర్స్, ఏ ఎన్ ఎం లు ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## కేంద్ర కమిటీ పిలుపు మేరకు బిల్డింగ్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ పనులు నిలిపి వేస్తున్నట్టు డీసీపీకి వినతి పత్రం అందజేసిన శంషాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కన్స్ట్రక్షన్ అసోసియేషన్ సభ్యులు

తమ డిమాండ్ నెరవేరే వరకు బంద్ కి బిల్డింగ్ యజమానులు అందరూ సహకరించాలని కోరారు...

మీడియాతో మాట్లాడుతున్న శంషాబాద్ మండల సెంట్రింగ్ కాంట్రాక్ట్ కన్స్ట్రక్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు బోడం పాటి మహేష్

**శంషాబాద్, మే 8 నేషనలిస్ట్ వాయిస్ .**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ శంషాబాద్ జోన్ పరిధిలో రేపటి నుండి బిల్డింగ్ నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కన్స్ట్రక్షన్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శంషాబాద్ లో పనులు బంద్ కు పిలుపునిచ్చారు,ఈ మేరకు శుక్రవారం రోజు శంషాబాద్ ఆర్.జి డిసిపి రాజేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో సెంట్రింగ్ ఎస్ ఎఫ్ టి 35 రూపాయలు కొనసాగుతుందని దీనిని 51 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు శంషాబాద్ మండలంలో నిర్మాణదారులు ఎవరు కూడా ఎస్ ఎఫ్ టి 35 రూపాయలు సరిగ్గా ఇవ్వడం లేదని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా సెంట్రింగ్ కాంటాక్ట్ కన్స్ట్రక్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బందుకు పిలుపునివ్వడం జరిగిందని, శంషాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కూడా ఈ బందుకు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.శంషాబాద్ మండల పరిధిలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బందుకు భవనాల యజమానులు, నిర్మాణరంగ కార్మికులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు బోడంపాటి మహేష్ ఉపాధ్యక్షులు డి రవి, గొల్లపల్లి సెంట్రింగ్ శ్రీనివాస్, జి కృష్ణ,ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్, సంఘటన కార్యదర్శులు,ఈ మహేందర్, ఎం ప్రభాకర్, మ మాజీ అధ్యక్షులు జి చంద్రయ్య, ఈ భాస్కర్, ఆర్ అంజయ్య, ఎం జంగయ్య, నరసింహ,తదితరులు పాల్గొన్నారు







## నూతన వధూవరులను ఆశీర్వదించిన లయన్ కె.వి రమేష్ రాజు

**ఇబ్రహీంపట్నం , 08 మే నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని తన చిన్ననాటి మిత్రుడు అయిన కొండూరి శ్రీనివాస్ గుప్తా కుమార్తె వీణ, విజయ్ కుమార్ వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను గజమాలతో అభినందించి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సుఖసంతోషాలతో పిల్లాపాపలతో దాంపత్య జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. లయన్. కె.వి. రమేష్ రాజు, మాజీ టెలికాం అడ్వైజరి మెంబర్.



## బయ్యారంలో పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 8.**

బయ్యారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి పెట్రోల్ బంకు వరకు రోడ్డు పక్కన వున్న చెత్త చెదారం,చెట్లను జేసీబీతో తొలగిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ శుక్రవారం పరిశీలించారు.బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో ఈ వేసవిలో త్రాగు నీటి సమస్యలు రాకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్తూ,నీటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటు,రాబోవు వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని పారిశుద్యంపై దృష్టి పెడుతున్నామన్నారు.పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమం పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కంబాలపల్లి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ లింగనాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 8.**

బయ్యారం మండలంలోని కంబాలపల్లి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కోయగూడెం సర్పంచ్ లింగానాయక్ సందర్శించారు.మొక్కజొన్న తరలింపు ప్రక్రియ,లారీల ఏర్పాటు వంటి అంశాలపై కొనుగోలు కేంద్ర నిర్వకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగానాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చొరవతో ఏజెన్సీ ప్రాంత రైతులు పండించిన మొక్కజొన్నలను బయ్యారం ఏఎంసి గోడౌన్‌లకు తరలించేలా చర్యలు వేగవంతం చేస్తున్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులందరికీ గిట్టుబాటు ధర వచ్చేలా కృషి జరుగుతుందని అన్నారు.రైతుల సమస్యలను గుర్తించి మొక్కజొన్న కొనుగోలు,నిల్వ,రవాణా గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యేకి సోసైటీ చైర్మన్ కి రైతులందరూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోంది రాంబాబు,వార్డ్ మెంబర్ గుగులోత్ వీరు,రైతులు సోమన్న,సూర్నపాక బాషా,పగిడిపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.






## పాల రాజేశం కుమార్తె వివాహ వేడుకలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన పాల రాజేశం కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిరెడ్డి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచ్ బంగారి రమేష్, మాజీ సర్పంచ్ మదాసి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా చిన్నారులకు 'ఎర్రని' భరోసా

## 'లైట్ అప్ రెడ్'కు విశేష స్పందన

## ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో వెలిగిపోయిన ఖమ్మం

## చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్




**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

ఖమ్మం: తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మం నగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి.

**ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు**

ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.

**ఆత్మీయంగా వేడుకలు..**

ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.

**రక్తదానంతో స్ఫూర్తి**

ప్రపంచ తలసీమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల





యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు.తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహనా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా,డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్ , నజీర్, మోతిలాల్, సిరాజ్ ,సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# మే 10న తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ రాక

## తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీలో ఫుల్ జోష్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు కురుమయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి భారత ప్రధానమంత్రి రానున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేపడుతున్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల తనకున్న మక్కువను చాటుకుంటూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటికే మన రాష్ట్రానికి 11 లక్షల కోట్లు భారీ నిధులు కేటాయించింది. ఆ ప్రగతి ప్రస్తానాని మరింత ముందుకు తీసుకు మే 10న భారత ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రానికి వచ్చేసి మరో ఎనిమిది వేల కోట్లు విలువైన పళ్ళు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో సికింద్రాబాద్ పేరడే గ్రౌండ్స్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కదలి రావాలని కోరుతున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలను సభకు తరలించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బీజేపీ శ్రేణులు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు సభ ప్రాముఖ్యతను వివరించుతున్నారు. ప్రతి మండలం నుంచి బస్సులు, ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. పార్టీ నాయకుల ప్రకారం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే వేదికగా నిలవనుంది. సభ విజయవంతం కోసం జిల్లా స్థాయి ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఇప్పటికే సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయగా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాల పై ప్రత్యేక దృష్టి సారించారు. భారీ జనసందోహం పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసు శాఖతో సమన్వయం కొనసాగుతోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రజలను పెద్ద ఎత్తున సభకు హాజరై ప్రధానమంత్రి ప్రసంగాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దారా సింగ్, మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సంపత్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య యాదవ్, గణేష్ రెడ్డి, గోపి నాయుడు, వెంకటన్న, గూడెం సుధాకర్, శివగోపాల్, లింగస్వామి బిజెపి పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంట కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

## - మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలి

## - కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా రైతు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. శుక్రవారం నాడు సాయంత్రం వచ్చిన అకాల వర్షాలకు మొక్కజొన్న పంట తడిసిపోయిందని అధికారులు పంటను కొనుగోలు చేయమంటే గన్ని బ్యాగులు లేవని చెబుతున్నారని బహిరంగ మార్కెట్లో ఒక్కో గన్ని బ్యాగ్ 40 రూపాయలు పెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లరు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యను మాజీ ఎమ్మెల్యే బీరం కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాడు. దీంతో కలెక్టర్ వారం రోజుల లోపలనే మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నంబావి మండలంలో పప్పుశనగ, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను అత్యధికంగా సాగు చేస్తారని గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా పంటను పూర్తిగా కొనుగోలు చేశామన్నారు. కానీ ఇప్పుడు మంత్రిగా కొనసాగుతున్న సొంత మండలంలో రైతులకు పంటలను కొనుగోలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిలిచిందని రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మిగిలిపోయింది అన్నారు. చిన్నంబావి మండల



కేంద్రంలో ఉన్న మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చెల్ల పాడు గ్రామ సర్పంచ్ పెద్ద నరసింహ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, మహేశ్వర్ రెడ్డి, డేగ శేఖర్, ఉగ్ర నరసింహ, గూడెపు శివారెడ్డి, హిట్లర్ నరసింహ, నాగరాజు, సంపంగి మద్దిలేటి, జే వి కె నాయుడు, కేతపాగ సుధాకర్, మై చంద్ర, బాల గౌడు, ఉప సర్పంచ్ బిచ్చన్న, వై స్వామి, కే వంశీ, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఏలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలి తెలంగాణ రైతు ఐక్య వేదిక విజ్ఞప్తి

**( హైదరాబాద్ )నేషనలిస్ట్ వాయిస్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే కోనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేయాలనీ, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఏలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో గన్నీ సంచులను, లారీలను, హమాలీలను సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు వరి ధాన్యం రాశుల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నందున జాప్యాన్ని నివారించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వరి ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు తక్ పట్టి కొనుగోలు రసీదును తప్పనిసరిగా ఇచ్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తప్ప, తాలు పేరిట తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై తగు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం పంట అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో నీటిపాలు కావడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారనీ, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగు మారిన వరి ధాన్యాన్ని తరుగు లేకుండా ఎలాంటి ఆంక్షలు విధించకుండా పూర్తిగా కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కల్మూరి అలివేల్లమ్మ కూతురి వివాహానికి హాజరైన కొప్పునూరు గ్రామ భారత రాష్ట్ర సమితి నాయకులు

## - చిన్నంబావి మండల ఎంఆర్పిఎస్ నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో కల్మూరు అలివేలమ్మ ఆహ్వానం మేరకు వారి కూతురు యొక్క వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఆశీర్వదించిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తగరం ఉపసర్పంచ్ కురుమయ్య, తగరం ఇట్లర్ నరసింహ, తగరం బాలకృష్ణయ్య, తగరం నరసింహ, తగరం వెంకటేశ్వర్లు, తగరం మధు, కల్మూరి నిరంజన్, కమిషనర్ నరసింహ, కల్మూరి కురుమయ్య గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతనవదువర్లను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.



# కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయం పై మరియు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బిజెపి శ్రేణుల దౌర్జన్య కాండను పార్టీ నాయకులు శ్రీ కొట్టి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 08.**

లక్ష్మీదేవి పల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే బిజెపి నాయకులు తీవ్ర పరిణామాలను చవిచూడవలసిస్తుందని హెచ్చరించారు బి ఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో వస్తున్న ఆదరణ చూసి బిజెపి నాయకులు కార్యకర్తలు బెంబేలెత్తిపోతున్నారని భవిష్యత్తులో వీటన్నిటికీ సమాధానం చెప్పే రోజులు వస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మండల పార్టీ నాయకులు పొదిలి వెంకటాచలం, కల్లుగడ్డ సురేష్, చిర్రా వెంకన్న, సాగంటి రవి, వెలిశాల వినోద్, తరాల ప్రదీప్, బోసు శివ, ఈడగోని సాయి తదితరులు పాల్గొన్నారు



# 10న మోదీ సభను విజయవంతం చేయండి

## తెలంగాణ సమగ్రాభివృద్ధికి శ్రీకారం

## వేల కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మే 8**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వేలకోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మే 10 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి అంకితభావం కలిగిన ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ఆర్ ఎఫ్ సి ఎల్, ఎయిమ్స్, జాతీయ రహదారులు రైల్వే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త భరోసానిస్తూ, ప్రతి ఒక్కరూ మోడీకి అండగా నిలిచి వికసిత తెలంగాణ సాధనకై వెన్నంటి ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే నల్ల భాస్కర్ రెడ్డి, గుండ్ల వెంకటేష్,కోటి, రాజారాం, కరుణాకర్, గిరి యాదిగిరి, జహీదాబేగం, రాంబాబు, రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

**పెబ్బేరు మే8 నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో బీజేపీ నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలు, హిందూ నాయకులు, మోడీ అభిమానులకు పిలుపునిచ్చారు.మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంతో దేశవ్యాప్తంగా పార్టీకి ప్రజాదారణ పెరిగిందని, తెలంగాణలో కూడా రాజకీయ మార్పులకు నాంది పలికే సభ ఇదేనని నాయకులు పేర్కొన్నారు.తెలంగాణలో వచ్చే ప్రభుత్వం కూడా బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు.దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆమె వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు వచ్చాయని, ముఖ్యంగా రాష్ట్ర నుంచి వచ్చే ప్రతి పథకంలో, జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.ఈ సభకు వనపర్తి జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, రైలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మోడీ సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యవర్గ సభ్యుడు పురుషోత్తం రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేమారెడ్డి, కంచె ఆంజనేయులు, రాఘవేందర్ గౌడ్, రామకృష్ణ, శివ, టౌన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్, సర్వేష్, గొనెల.అరవింద్, కార్తీక్, మోతే రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# వరి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగుల సమస్యను పరిష్కరించాలి, లారీల కొరత లేకుండా చూడాలి

**పెబ్బేరు మే8 నేషనలిస్ట్ వాయిస్**

సిపిఎం పెబ్బేరు మండల హమాలీ సంఘం ఆఫీసులో పార్టీ సమావేశం ఆర్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యదర్శి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో లారీల కొరత వల్ల వందల బ్యాగులు చాలా రోజుల నుంచి నింపి పెట్టిన తీసుకపో నందుకు ఎక్కువగా ఎండి తరుగు సమస్య కూడా ఉంటుంది. దీనివల్ల రైతు అదనంగా ఎక్కువ ధాన్యాన్ని పెట్టి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వెంటనే లారీల సమస్య లేకుండా చూడాలని వారు కోరారు, అదేవిధంగా గన్ని బ్యాగులు ఎక్కువ లేనందున తేమశాతం వచ్చిన వరి కొనుగోలు చేయకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. మండుటెండల్లో రైతులు సౌకర్యాలు లేకపోయినా గన్ని బ్యాగులు లేకపోవడంతో రోజులు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది వెంటనే గన్ని బ్యాగుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాల సమస్యపై మార్చి 11న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు పెబ్బేరు శాఖ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జి బాలయ్య, ఆర్ దేవన్న, జయరాం, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.




# యతిరాజారావు పార్క్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ కుమార్

**తొర్రూరు మే 8 (నేషనలిస్ట్ వాయిస్ )**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఎత్తి రాజారావు పార్కులో ఆరోగ్యం కోసం యువకులు చిన్న పిల్లలు వృద్ధులు పార్కులో ఆరోగ్యం కోసం మార్నింగ్ వాక్, చిన్న పిల్లలకు ఆట వస్తువులు, యువత కోసం జిమ్ పరికరాలు కొన్ని ఉన్నాయి. వాకర్స్ అసోసియేషన్ వారు మున్సిపల్ చైర్మన్ తూనం. శ్రవణ్ కుమార్ పార్కులోని వివిధ సమస్యలపై అభివృద్ధి పనుల గురించి కోరగా మున్సిపల్ చైర్మన్ స్పందించి పార్కులోని అభివృద్ధి పనులకు మునిసిపల్ ఫండ్ నుండి రెండు లక్షల రూపాయలు జిమ్ము పరికరాల కోసం రెండు లక్షల రూపాయలు వివిధ యంత్రాలు కొనుగోలు చేయుటకు హామీ ఇచ్చి త్వరలో పనులకు శ్రీకారం చుడతామని వాకర్స్ అసోసియేషన్ కు తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పార్కులో వాకర్స్ అసోసియేషన్ వారితో కలియ తిరుగుతూ పార్కులోని సమస్యలను త్వరలో తీరుస్తామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముద్దసాని సురేష్ తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.



# రక్తదానంపై మా సహకారం ఉంటుంది

## ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం

### సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8 :'**

తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుంది' అని ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని శుక్రవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని, తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా శిబరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతోపాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు రొటీన్ హిమోగ్లోబిన్, ఎలక్ట్రోఫ్లోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని, ఈ టెస్ట్‌కు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు. పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన 'వివాహనికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్' స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చిన్నారులకు అవసరమైన రక్తదానం, చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తలసేమియా వ్యాది రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్ నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ, నరేష్, లక్ష్మీదీపా, శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# అమ్మాయిపల్లి గ్రామంలో ప్రజలకు బోరు మోటర్ల ద్వారా మంచినీటి సరఫరా

## గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు మంచినీటి విషయములో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ ప్రజల సహకారంతో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనం గౌడ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు మంచినీరు వసతులు కల్పించడం వారికి మంచినీరు అందించడం జరిగింది. కోసం వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. బోరు మోటర్ల ద్వారా శుద్ధమైన మంచినీటిని ప్రతి ఇంటికీ అందించాలనే లక్ష్యంతో గ్రామంలో కొత్త పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజలు ప్రతి రోజూ తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. వేసవిలో నీటి కొరత ఎక్కువగా ఉండే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు తీసుకోవడం గ్రామ ప్రజల ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ పై ప్రశంసలు కురిపిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్ ఏర్పాటుతో గ్రామంలోని ప్రతి కుటుంబానికి సమయానికి మంచినీరు అందే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ముఖ్య లక్ష్యమని గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదగౌడ్ ని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ వార్డు మెంబర్లు మహేశ్వరమ్మ సత్యారెడ్డి, పావని కవీందర్ గౌడ్, దర్గయ్య, అల్లెన్న, శివ శంకర్, గ్రామ ప్రజలు సుకుమార్, దేవయ్య గౌడ్, బిట్టు, నవీన్, గ్రామ ప్రజలు, గ్రామ అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించారు.





# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**మేడ్చల్ జిల్లా, మే 8(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర డివిజన్ గాంధీనగర్ ఠాగూర్ హై స్కూల్ యాజమాన్యం, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్, డైరెక్టర్ బండారి నేహా, టీచర్లు శివ, గోపి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.





# ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ

## - వ్యక్తికి తీవ్ర గాయాలు

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మే 8.**

బయ్యారం మండలం సత్యనారాయణపురం అలిగేరు బ్రిడ్జి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు బైక్ పై వెళుతున్న కారేపల్లి గ్రామానికి చెందిన చాట్ల సంపత్ (36)ను బయ్యారం వైపు నుండి వస్తున్న ఐస్ క్రీమ్ బండి బలంగా ఢీ కొట్టింది.రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఈ సంఘటనలో సంపత్ కు కుడికాలు తొడ వద్ద ఫ్రాక్చర్ అయిందని స్థానికులు తెలిపారు.తీవ్ర రక్తస్రావాన్ని గమనించిన స్థానికులు 108 కు కాల్ చేయగా బయ్యారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీను,పైలెట్ అశోక్ వెంటనే ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించిన్నట్లు వారు తెలిపారు.



# రామచంద్రపురంలో మినీ బ్యాంక్ సెంటర్లలలో ఘరణా మోసం..?

## - బయోమెట్రిక్ వేలిముద్రలతో మినీ ముసుగులో మనీ దర్జాగా దోపిడీ..!

## - 10 సంవత్సరాల్లో కోట్లల్లో దందా చేసినట్లు ఆరోపణలు..?

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 8**

బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలలో మినీ బ్యాంక్ యాక్సిస్ యాపులతో వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో సొమ్మును మినీ బ్యాంకుల పేరుతో కోట్ల రూపాయలను గుట్టు చప్పుడు కాకుండా కొల్లగొడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో యాప్ లతో బ్యాంకు వినియోగదారుల ఆధార్ కార్డులతో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలోని సొమ్మును వారి అవసరాల నిమిత్తం డబ్బులు డ్రా చేసేందుకు మినీ బ్యాంకులకు వస్తున్న సెంటర్లలో ఖాతాదారులకు అసలైన బ్యాంకు బ్యాలెన్స్ వివరాలు తెలియ పరచకుండా వారి ఒక్కొక్కరి ఖాతాల్లో సొమ్మును లక్షల రూపాయలు కాజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారం సుమారుగా 10 సంవత్సరాల నుండి మినీ బ్యాంకు సెంటర్ ల ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్న విషయం విధితమే..! మినీ బ్యాంకులవారు ఆయా గ్రామాలలో బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్,ఫోన్ నెంబర్ తో లింక్ అయి ఉన్న ఖాతాల వారు తమ అవసరాలను తీర్చుకోవడానికి మినీ సెంటర్లకు వెళ్లి వారి ఖాతాలోని డబ్బుల వివరాలను తెలుసుకొని వారికి కావలసిన డబ్బులను అడిగి తీసుకోవడం పరిపాటి,ఇదే అదునుగా భావించిన మినీ బ్యాంక్ సెంటర్ల వారు నిరక్షరాస్యులు, వృద్ధులు, వికలాంగులు ,మహిళలు ,రైతులు, విద్యార్థుల, బ్యాంకు ఖాతాల నెంబర్ లేకుండానే, ఆధార్ నెంబర్తో పేనియర్ యాప్ ద్వారా రామచంద్రపురం గ్రామంలో ఓ మినీ బ్యాంక్ సెంటర్ నిర్వాహకుడు పెద్ద ఎత్తున బ్యాంకు లావాదేవీలలో ఎటువంటి రశీదులు వినియోగదారులకు ఇవ్వకుండా భారీ ఎత్తున లక్షల రూపాయల మోసాలకు పాల్పడినట్లు గ్రామస్తుల నుండి సమాచారం. రామచంద్రాపురం,రెడ్యా తండా,కస్తూరి నగరం,మెట్ల తిమ్మాపురం,చింతోని గుంపు, కంబాలపల్లి,భీమ్లా తండా,అల్లిగూడెం, చర్లపల్లి,భద్రుతండ,పెంకుతండ, సింగారం తండా,జగత్రావుపేట తదితర గ్రామాలలోని బ్యాంకు ఖాతాలలో పే నియర్ యాప్ ద్వారా రామచంద్రాపురంలో హర్షిత మినీ బ్యాంకు సెంటర్ నుండి భూక్య పూలి, ధరావత్ మల్సూర్,జరుపుల భీమా, ధరంతో హరిలాల్ ,అంగోత్ కాంతి, అంగోత్ సూర్య, బానోత్ వీరన్న,ఖాతాలలో బయోమెట్రిక్ తప్పుడు సమాచారంతో వేల రూపాయలు వారి ఖాతాల్లో సొమ్మును పలు దఫాలుగా పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలు జరగడంతో బ్యాంకు ఖాతాలవారిని పెద్ద ఎత్తున మోసగించిట్లు తెలిసింది. మినీ బ్యాంకు వెయ్యి రూపాయలకు 20 రూపాయల కమిషన్ తీసుకుంటూ, యాప్ ల నుంచి వచ్చిన కమిషన్లను ఖాతాలోని సొమ్మును అసలు ఉన్నదాని కంటే తక్కువ బ్యాలెన్స్ చెప్పి,బయోమెట్రిక్ పై వేలిముద్రలతో పలుమార్లు వేయించుకొని డబ్బులను దొంగ చాటుగా డ్రా చేసుకున్నట్లు, నిర్వాహకుడి ఖాతాలోకి మళ్లించినట్లు, డివిజన్ డెబిట్ అయినట్లు రిజిస్టర్లు నమోదు చేసుకోవడం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు.టిజీవీబీ బ్యాంకు ఖాతాదారురాలు గుగులోత్ రాజలి ఈనెల 5 న రామచంద్రపురం లోని మినీ బ్యాంకు సెంటర్ కు నా ఖాతాలోని సొమ్మును పరిశీలించగా, మినీ బ్యాంకు నిర్వాకుడు నా ఖాతాలోని సొమ్ము 7 వేల రూపాయలు ఉన్నాయని నమ్మబలికి ఉన్నదానికంటే తక్కువ చూపి 6 వేల రూపాయలు బయోమెట్రిక్ తో నా వేలిముద్ర ద్వారా డబ్బులు ఇచ్చాడు. వంద రోజుల పనికి వెళ్లగా నా ఖాతాలో 11వేల రూపాయలు పడినట్లు తెలియడంతో 7వేలు వచ్చినట్టు చెప్పి 6 వేలు నా చేతికిచ్చి, 4వేలు మీని సెంటర్ నిర్వాకుడు కాజేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనుమానం వచ్చిన బాధితురాలు ఈ నెల ఆరున బ్యాంకుకు వెళ్లగా బయ్యారం మరో మినీ బ్యాంకు సెంటర్లో తమ బ్యాంకు బ్యాలెన్స్ వివరాలను పరిశీలించుకోగా ఈనెల 5న పదివేల రూపాయలు డ్రా చేసినట్లు ఉన్నదని నిర్వాహకురాలు స్టేట్ మెంట్ కాగితం యాప్ నిర్వాహకుడి చూపడంతో,అసలు విషయం బయటకు వస్తుందేమోనని,4 వేల రూపాయలు డబ్బులు బాధితురాలు ఇంటికి వెళ్లి ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తుందని బాధితురాలు తెలిపారు.మినీ బ్యాంకులో మనీ దోపిడి పై ఏజెన్సీ గ్రామాలలో ఖాతాదారుల ఆందోళన. మినీ



బ్యాంకులలో ఖాతాదారుల నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని వారి నుంచి మండలంలో కోట్ల రూపాయల దండుకున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.మిని బ్యాంకుల మని గత పది సంవత్సరాల నుండి యదేచ్ఛగా అక్రమార్కులకు మిని బ్యాంక్ సెంటర్ లు అడ్డాలుగా కొనసాగుతుండటంతో బ్యాంకు ఖాతా దారులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఏజెన్సీ గ్రామాలలో ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ బ్యాంకు ద్వారా సేవలను మరింత సురక్షితం చేసి ఖాతాదారులకు బ్యాంకుల పట్ల నమ్మకం కలిగించే విధంగా చర్యలు ఉండాలని పలువురు వేడుకుంటున్నారు.దీనిపై మండలంలోని సంబంధిత ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లను వివరణ కోరగా మినీ యాపు వారు అన్ని బ్యాంకుల నుండి యాక్సెస్ తీసుకొని ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పడం జరుగుతుందని వారి జరిపిన ఆర్థిక లావాదేవీలు మా వద్ద ఉండవని వారికి ఐడి ద్వారానే వారికి క్రెడిట్ డెబిట్ చూపెడుతుందని తెలిపారు.ఆర్థిక లావాదేవీల విషయంలో మా దగ్గర పూర్తి సమాచారం తెలియదని తెలిపారు.

# పశు వైద్య పశు సంపద మెగా శిబిరం

**వెల్గటూర్ మే08 (నేషనలిస్ట్ వాయిస్ )**

వెల్గటూర్ మండలం లోని ముఖ్రావుపేట గ్రామంలో నిర్వహించిన "పశువైద్య ఆరోగ్య & పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం" విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో మొత్తం 58 పశువులకు మరియు 466 గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించబడినవి.కోళ్ల కు కూడా ఈ ఎండ కాలంలో వచ్చే రోగాలకు కూడా మందులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కూస లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ గొల్ల తిరుపతి, కోటిలింగాల టెంపుల్ చైర్మన్ పూదరి రమేష్, ఉప సర్పంచ్ తరాల మమత వార్డ్ మెంబర్లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.శిబిరంలో పశువుల ఆరోగ్య పరీక్షలు, అనారోగ్య పశువులకు చికిత్సలు, కృత్రిమ గర్భధారణ సేవలు, గర్భధారణ పరీక్షలు, సంతానోత్పత్తి చికిత్సలు, పశుగ్రాసాల సాగు, సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగం, ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి.అలాగే ఈ పశువులకి వడదెబ్బ రాకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.అలాగే సబ్సిడీపై పశుగ్రాస జొన్న విత్తనాలు రైతులకు అందజేయడం జరిగింది.ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు అవలంబిస్తున్న పశుపోషకులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేయబడినవి.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పశుసంవర్ధక శాఖ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయుచున్నాము.ఈ కార్యక్రమంలో డాక్టర్ పొలసాని శ్రీ ప్రియ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ కె సంధ్య, ఆఫీస్ సబార్డినేటులు రాంకుమార్,చంద్రయ్య,నారాయణ, అంజి పాల్గొన్నారు.





# కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణకు ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 8**

ఖమ్మం నగరం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణకు పదవి పూర్తయిన సందర్భంగా నిన్న ఖమ్మంలో ఘనంగా డివిజన్ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చామకూరి వెంకట నారాయణ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా మీ ఆశీస్సులు ప్రేమ సహకారంతో కార్పొరేటర్ గా సేవ చేసే అవకాశం నాకు లభించింది. ఈ ప్రయాణంలో ప్రజల సమస్యలను తెలుసుకొని అభివృద్ధి పనులు చేయడం నా జీవితంలో ఒక గొప్ప అనుభవంగా నిలిచిపోతుంది. మీ నమ్మకం ఆదరణ వల్లనే నేను ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించగలిగాను. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవకే అంకితమైన నిత్యం డివిజన్ ప్రజల కోసం పనిచేసేవాడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్ జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ మల వెంకట్ విజయలక్ష్మి స్రవంతి కన్నెబోయిన ముత్తయ్య కొలిక పొంగు రమేష్ యాదవ్ నరేష్ డాక్టర్ నాగేశ్వరరావు మాడుగుల నాగేశ్వరావు వీరస్వామి మల కొండయ్య నాగ దుర్గ శీలం గోపాల్ గణేష్ అజయ్ రాము శ్యామ్ లక్కీ మాజీ కార్పొరేటర్ నాగేశ్వరావు మొర్రి మేకల కోటయ్య పగడాల హనుమంతరావు రామనాథం చామకూరి శంకర్ చామకూరి రాము బొమ్మిశెట్టి ఉపేందర్ మండె శ్రీను కళంగి దేవుడు తదితరులు పాల్గొన్నారు.






# తిరుపతి కుమార్తె వివాహ వేడుకలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పెగడపల్లి మల్లికార్జున ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించిన మంగపేట గ్రామానికి చెందిన బుర్ర తిరుపతి కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు హాజరైన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిరెడ్డి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, సర్పంచ్లు బంగారి రమేష్, కొత్తూరి లక్ష్మి మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మునీర్, మాజీ సర్పంచ్ మదాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 8.**

వరంగల్ నియోజకవర్గ లోని కాశిబుగ్గ వివేకా నంద కాలనీ చెందిన హర్షంరజిత రాజు దంపతులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇల్లు నిర్మించుకొని శుక్రవారం రోజు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టిస్తామన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఆర్థికఅభివృద్ధి చెందే విధంగా మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్. కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బేడిద వీరన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల ప్రకాష్. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకల్లో మాటూరి నర్సయ్య పాల్గొనడం

## ప్రజా సేవలో ముందుండే నాయకుడు పొన్నం ప్రభాకర్ అని ప్రశంసలు

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

జనహృదయ నేత, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్లో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మాటూరి నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాటూరి నర్సయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని కొనియాడారు. రాజకీయాలలో విలువలు, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఆయన ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రోత్సాహం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, రవాణా రంగ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచిపెట్టారు. మంత్రికి దీర్ఘాయుష్షు కలగాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.



# 18 నుంచి వీవోఏల నిరవధిక సమ్మె

## - ఏపిఎంకు సమ్మె నోటీసు అందజేసిన విఓఏల జేఏసీ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 8.**

రాష్ట్రంలోని ఐకేపీ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీవోఏ) తమ సమస్యల పరిషారం కోసం మరోసారి పోరాట బాట పట్టారు.ఈ నెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్టు వీవోఏల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది.శుక్రవారం ఏపిఎం తిరుమల్ సింగ్ నోటీసు సమ్మె నోటీసును విఓఏల మండల అధ్యక్షురాలు ఆకుల వసంత, వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అందజేశారు.దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిషరించకపోవడంతో,శాంతియుత పద్ధతిలో విధులను బహిషరించి నిరవధిక సమ్మె చేయాలని జేఏసీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని తెలిపారు. వీవోఏల సమస్యల పరిషారానికై జేఏసీ ప్రధానంగా ఆరు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టింది.'వీవోఏల కనీస వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలి. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి,హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలి.అర్హులైన వీవోఏలకు సీసీలుగా ఉద్యోగోన్నతి కల్పించాలి.వీవోఏలకు రూ.10 లక్షల ప్రమాద,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.విధి నిర్వహణ కోసం ట్యాబ్‌ల సౌకర్యం కల్పించాలి.వయోపరిమితికి సంబంధించిన జీవో నంబర్ 58ని సవరించాలి' అని వారు కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిషరించాలని, లేనిపక్షంలో మే 18 నుంచి సమ్మె తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుగ్గిల కృష్ణకుమారి,కోశాధికారి జంపాల శ్రీను, మండల కమిటీ సభ్యులు కొరివి వెంకటలక్ష్మి,జలగం ఉపేంద్ర,జీవిత, సునీత,పద్మ,లలిత,హిరామణి,సైదాబీ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## - మక్తల్ సీఐ రామ్ లాల్

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ చెక్పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. శుక్రవారం కర్ణాటక, నారాయణపేట బోర్డర్ లోని కృష్ణ బోర్డర్ చెక్పోస్టును సీఐ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ నవీద్ తనిఖీ చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్‌తో తనిఖీలు కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున్న తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. సీఐ తో పాటు కృష్ణ ఎస్సై నవీద్ ఉన్నారు.



# శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

రైతులు అధికంగా రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల మట్టి ఆరోగ్యం దెబ్బతింటుంది, దీని ప్రభావం దిగుబడిపై పడుతుందని డాక్టర్. ఎంఆర్ భాను శ్రీ ఉద్యాన శాస్త్రం ఆచార్యులు వ్యవసాయ కళాశాల పాలెం తెలిపారు. రైతులు సేంద్రియ పద్ధతులు అవాలంభించడం ద్వారా నేల నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రైతు వేదిక లో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోధన సహచరులు డాక్టర్. అనిల్ వ్యవసాయం కళాశాల పాలెం మాట్లాడుతు రైతులు తక్కువ నీటిని అరుతడి బిందు సేద్యం మరియు స్ప్రింక్లర్ల ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు.మండల వ్యవసాయం అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఫర్టిలైజర్లను కొనుగోలు చేయకుండా, ధ్రువీకరించిన విత్తనాలు, రసాయనలు, వాడాలని మరియు యూరియా బుకింగ్ యాప్ ప్రక్రియను తెలిపారు, అలాగే ఎరువులను సిఫారసు మేరకు వాడాలని, లోతైనా దుక్కులు చేయాలనీ వివరించారు. పంట మార్పిడి చేయడం వలన కలిగే లాభలను తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప మాట్లాడుతూ రైతులు వరి, పత్తి కాకుండా ఇతర పంటలు, అయిల్ పామ్ పై మొగ్గ చూపాలని తెలిపారు, గ్రామ సర్పంచ్ నాగేంద్ర మాట్లాడుతు వ్యవసాయం అధికారులు చెప్పిన పద్ధతులును అనుసరించి అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు.ఆనంతరం ఆదర్శ రైతు తాటినేని సతీష్ ఆయిల్ పామ్ సాగు లాభాలు ఆయన కొనసాగించిన పద్ధతులు రైతులు అనుసరించాలని అంతర పంటలు మరియు దాని లాభాల గురించి రైతులకు సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయం విస్తరణ అధికారులు కృష్ణ, గుడెబాల్లూరు, కృష్ణ మండల వ్యవసాయం అధికారి, గ్రామ పెద్దలు, మరియు రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణలో విద్యావిప్లవానికి ఆరుట్ల నుంచే శ్రీకారం

**-అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్**

**-వచ్చే నెల 15న సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు**

**-రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**-ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు**

**-అధునాతన హంగుల ప్రభుత్వ బడిని చూసి హర్షం**

**-విప్ లను సన్మానించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, 08 మేనేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక బడి మాత్రమే కాదు. తెలంగాణ విద్యా వ్యవస్థలో రాబోయే విప్లవాత్మక మార్పులకు ఒక ప్రయోగశాలగా ప్రభుత్వ విప్ లు అభివర్ణించారు. ఇక్కడి ప్రతీ సౌకర్యం ఇంటర్నేషనల్ స్కూల్ కు ధీటుగా ఉండటం విద్యావ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణ రావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, రామచందర్ నాయక్, అడ్డంకి దయాకర్, బల్మూరి వెంకట్ సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆరుట్ల గ్రామానికి చేరుకున్న వీరికి స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం, సౌకర్యాలు, పనితీరు గురించి రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వారికి వివరించారు. ఇంటిగ్రేటెడ్ విద్యా వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ఉచిత బస్సు సౌకర్యం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడామైదానం, జిమ్, భోజన సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను ఆకునూరి మురళి, ఎమ్మెల్యే మల్ రెడ్డి వివరించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్ని తలదన్నేలా ప్రభుత్వం నిర్మిస్తున్న పాఠశాలను చూసి ప్రభుత్వ విప్ లు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తీరుగా రాష్ట్రంలో 100 చోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇందుకోసం ఆరుట్ల పాఠశాలను నమూనాగా తీసుకోనున్నట్లు తెలిపారు. భావిభారతం అభివృద్ధిపథంలో సాగాలంటే విద్య అతిముఖ్యమని... అందుకోసమే విద్యావ్యవస్థను బాగుచేసి, దేశభవిష్యత్తుకు ప్రభుత్వం బంగారుబాటలు వేస్తుందని చెప్పారు.

**ఇబ్రహీంపట్నం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

రాష్ట్ర విద్యావిప్లవానికి తమ నియోజకవర్గం నుంచి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ఇబ్రహీంపట్నం ప్రజల అదృష్టంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి మార్గదర్శకంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ పబ్లిక్ స్కూల్ పూర్తైందని చెప్పారు. విద్యావైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని. ఈ సారి బడ్జెట్ లో రూ.26వేల కోట్లకు పైగా విద్యకు కేటాయింపులు చేయటమే ఇందుకు నిదర్శనమన్నారు. పేదలందరికీ ఉచితంగా ఉన్నత ప్రమాణాలతో విద్యనందించిన నైపుణ్యం గల యువతను దేశానికి అందించటమే లక్ష్యంగా పనిచేస్తోందని. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతి గల మైపాల్, స్థానిక సర్పంచ్ మనుపాటి శోభకుమార్, హెచ్ఎం గిరిధర్ గౌడ్, మంచాల సహకార సంఘం ఛైర్మన్ వ్యతిరే హనుమంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, నాయకులు సాతిరి ఎల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిమల్ల చంద్రయ్య, మాసయ్య గౌడ్, మార సురేష్, కావలి శ్రీనివాస్, బైరిక రమ కాంత్ రెడ్డి, చీమల జంగయ్య, ఆనంగల్ల యాదయ్య, ఎండి సలాం, ఎడమ నరేందర్ రెడ్డి, వెదిరి సికిందర్ రెడ్డి, నూకం బాలరాజు, బిందం శ్రీశైలం, మని పార్టీ వెంకటేష్, వస్పరి కుమార్, చనమోని శంకర్, దాసరమోని రమేష్, బుట్టి కృష్ణ, సుంకరి ప్రవీణ్, వ్యతిరే రమణారెడ్డి, బుడిజాల పరమేష్, దాసర ముని అశోక్, రావుల నాగరాజు, రావుల రాఘవ, ఆర్ల శ్రీకాంత్, చీమర్ల గణేష్, ఎండి అష్రఫ్, పాండాల శ్రీనివాస్, గొరిగే కృష్ణ, చిందం ఐలయ్య, చెరుకు నరసింహ, మార లక్ష్మణ్, కావలి ముగ్గు రాములు, రావుల భాషయ్య, కంబాలపల్లి బుగ్గ రాములు, ఆర్ల వంశీ, ఆనంగళ్ళ జగన్నాథం, కొండిగారి శ్రావణ్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారులను ఆశీర్వదించిన 1104,బీసీ మరియు ఎస్సీఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం మే 08**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రం లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్ 202/2010 భువనగిరి డివిజన్ అధ్యక్షులు బాలెంల దుర్గయ్య నూతన గృహప్రవేశం మరియు దుర్గయ్య కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారుల ఆశీర్వదించిన మోత్కూర్ విద్యుత్ ఏడి ఈ బాలునాయక్, గుండాల ఏ ఈ అంబాలా నర్సింహా మోత్కూర్ జె ఏ ఓ మల్లేశం 1104 జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి సెక్రటరీ అమర్ నాథ్ మోత్కూర్ సబ్ డివిజన్ లీడర్ గోడిశాల వెంకన్న బి సి నాయకులు కూరాకుల అంజయ్య పుల్కారం శేఖర్,నాయకులు శేఖర్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరంటోతు నరసింహ నాయక్ సెక్రెటరీ బోట్ల రాజేశ్వర్ వైస్ ప్రెసిడెంట్ వంగాల మల్లేశం, ఆడెపు శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రటరీ నల్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దేశ్వర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్. రమేష్ కుమార్, జయరాజ్ ట్రెజరర్ మంచాల లింగయ్య మరియు బోనగిరి డివిజన్ సెక్రటరీ కందుకూరి యాదయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్ వైస్ ప్రెసిడెంట్ పొడిశెట్టి మహేష్,దాసరి గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దుల శివ, అసిస్టెంట్ సెక్రటరీ వీసం శ్రీనివాస్, ట్రెజరర్ భూపతి మల్లేష్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ భరత్, గద్ద నరసింహ సీనియర్ నాయకుడు సగ్గు బాబురావు లేడీ రిప్రజెంటేటివ్స్ దొంత భాగ్యలక్ష్మి, పెంబర్తి రేణుక మరియు ఎస్ సి ఎస్ టి అసోసియేషన్ మెంబర్స్ బాకీ శ్రీనివాస్ రవితేజ మత్స్యగిరి మల్లేశం దాసరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



# ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన భూముల రక్షణకు అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్, 1959 సవరణ చట్టం

**ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన భూముల రక్షణకు అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్, 1959 సవరణ చట్టం 1/70ను అధికారులు సమర్థవంతంగా అమలు చేయకపోవడం వల్ల గిరిజన రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 08-05-2026 తేదీన పాల్వంచ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 08.**

పాల్వంచ మండలం, పాయకరి యానంబైల్ రెవెన్యూ గ్రామానికి చెందిన గిరిజన రైతు వజ్జ పగిడియా ా/శీ బుచ్చయ్యకు చెందిన సర్వే నెం. 81/57లోని సుమారు 13.13 గుంటల పూర్వీకుల వ్యవసాయ భూమిని కొందరు గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్నారని ఆరోపించారు. కొమ్ము రాములు, కొమ్ము ఉమా, తాటి ఆదర్శ్, చీమల రాణి, కోడి లక్ష్మి, బూడేటి వెంకటలక్ష్మి, కొలగి సాయికుమార్, కొలగి క్రాంతికుమార్ తదితరులు 1970 తర్వాత అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయించుకొని గిరిజన రైతును బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఈ విషయమై తహసీల్దార్ పాల్వంచ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం, జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం తదితర అధికారులకు పలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ చట్టపరమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.దీనితో గిరిజన రైతు వజ్జ పగిడియా ఐటీడీఏ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కోర్టులో ఎల్ టి ఆర్ కేసు నెం. 25/2024/పీవీసీ దాఖలు చేయగా, సంబంధిత కోర్టు సమగ్ర విచారణ అనంతరం గిరిజన పిటిషనర్‌కు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఎల్‌టీఆర్ చట్ట ఉల్లంఘన జరిగినట్లు స్పష్టంగా గుర్తించిన కోర్టు, గిరిజన భూముల రక్షణకు చట్టబద్ధమైన నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అయితే అనంతరం సీఎం ఏ ఎన్ వో . 66/2024 వ్యవహారంలో పీఓ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం దిగువ కోర్టు రికార్డులు, రెవెన్యూ ఆధారాలు, గిరిజన చట్టాల స్ఫూర్తిని సమగ్రంగా పరిశీలించకుండా గిరిజనేతరులకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేయడం చట్ట విరుద్ధమని, ఇది గిరిజన హక్కులపై తీవ్రమైన దాడి అని పాయం సత్యనారాయణ ఖండించారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన భూములను రక్షించాల్సిన బాధ్యత కలిగిన అధికారులే చట్టాల అమలును నిర్లక్ష్యం చేసి గిరిజనేతరులకు సహకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244, ఐదవ షెడ్యూల్ నిబంధనలు, పీసా చట్టం, ఎల్‌టీఆర్ 1/70 చట్టాల ప్రకారం గిరిజన భూములను గిరిజనేతరులకు బదిలీ చేయడం చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు. గిరిజన భూములపై జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ కేసులో గిరిజన రైతు వజ్జ పగిడియాకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. గిరిజన చట్టాల అమలుపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన పాల్వంచ మండల అధ్యక్షుడు కాకా సురేష్, గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు, గిరిజన హక్కుల కార్యకర్తలు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ఇట్లు పాయం సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షుడు గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్రం**

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

వెంట వెంటనే కొనుగోలు చేస్తూ మిల్లులకు తరలించాలని ఆదేశం..

రాత్రి వేళ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్..

లారీలు హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచన..

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కొనుగోళ్ల పరిస్థితినీస్వయంగా తెలుసుకునేందుకు శుక్రవారం రాత్రి రంగంలోకి దిగారు. గంగాధర్ మండలం కురుక్యాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గంగాధర మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఆయా కేంద్రాలనిర్వాహకులు రెవెన్యూ సివిల్ సప్లై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తున్నారు..ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా.. హమాలీలు లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి ఉందని రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని సేకరించి తరలించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న స్టోరేజ్ కేంద్రాల్లోనూ ధాన్యాన్ని నిల్వ చేయాలని సూచించారు. రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు తరత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రతి సెంటర్లో అందుబాటులో ఉంచాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతోనూ మాట్లాడారు. మ్యాపింగ్ ప్రకారం ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగాచేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే




మహేశ్వర్ జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పౌరసరఫరాల జీఎం రజినీకాంత్ తహసిల్దార్ రజిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.చిగురుమామిడిలో అడిషనల్ కలెక్టర్.. చిరుమామిడి మండల కేంద్రంలో ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. కొనుగోళ్ల వివరాలు ధాన్యం తరలింపు తదితర విషయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టి మిల్లులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు నిలయంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

## అరుదైన బోన్ ట్యూమర్ శస్త్ర చికిత్స విజయవంతం

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మరోసారి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిరూపించింది. జమ్మికుంట పట్టణానికి చెందిన మడిపల్లి గ్రామ వాసి 18 ఏళ్ల యువతికి ఎడమ మోకాలి పై భాగంలో చిన్ననాటి నుంచే ఎముక పెరుగుదల సమస్య ఉండగా, దీనికి సంబంధించి క్లిష్టమైన శస్త్ర చికిత్సను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.వైద్యుల వివరాల ప్రకారం, ఆ యువతికి నాలుగేళ్ల వయస్సులోనే ఎముక అసాధారణంగా పెరగడం ప్రారంభమైంది. అప్పటి పరిస్థితుల్లో శస్త్ర చికిత్స సాధ్యం కాదని, 18 సంవత్సరాలు వచ్చిన తరువాత మాత్రమే ఆపరేషన్ చేయాలని సూచించారు. ఇటీవల ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించగా శస్త్ర చికిత్సకు భారీ ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు తెలిపారు.ఈ క్రమంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన, ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సకు సిద్ధం చేశారు.ఈ రోజు నిర్వహించిన క్లిష్టమైన ఆపరేషన్‌లో యువతికి ఉన్న బోన్ ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ వినయ్, మత్తు వైద్యురాలు డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్ర సేవలు, 2డి ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ సేవలను వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ సూచించారు. సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా నర్సింగ్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని తెలిపారు. ఆసుపత్రిలో శానిటేషన్,





వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సేవల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, అవసరమైతే కంప్లైంట్ బాక్స్‌లో కూడా వివరాలు ఇవ్వవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా ఉచితమని, ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని డాక్టర్ కె. శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను పరామర్శించిన కట్కూరి సందీప్

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఇటీవల పెద్దపల్లిలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడగా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ మాజీ ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్ గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన కట్కూరి సందీప్, ధైర్యంగా ఉండాలని వివేక్ పటేల్‌కు సూచించారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.బీసీ వర్గాల అభ్యున్నతికి ఆకుల స్వామి వివేక్ పటేల్ నిరంతరం కృషి చేస్తున్నారని, సమాజంలో యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని కట్కూరి సందీప్ పేర్కొన్నారు. ఇలాంటి నాయకులు త్వరగా కోలుకుని ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పలు సామాజిక సంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు, అభిమానులు పాల్గొని ఆకుల స్వామి వివేక్ పటేల్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



మొదటిపేజీ తరువాయి

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహరాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ– వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది.

# శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

రైతులు అధికంగా రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల మట్టి ఆరోగ్యం దెబ్బతింటుంది, దీని ప్రభావం దిగుబడిపై పడుతుందని డాక్టర్. ఎంఆర్ భాను శ్రీ ఉద్యాన శాస్త్రం ఆచార్యులు వ్యవసాయ కళాశాల పాలెం తెలిపారు. రైతులు సేంద్రియ పద్ధతులు అవాలంభించడం ద్వారా నేల నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రైతు వేదిక లో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోధన సహచరులు డాక్టర్. అనిల్ వ్యవసాయం కళాశాల పాలెం మాట్లాడుతు రైతులు తక్కువ నీటిని అరుతడి బిందు సేద్యం మరియు స్ప్రింక్లర్ల ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు.మండల వ్యవసాయం అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఫర్టిలైజర్లను కొనుగోలు చేయకుండా, ధ్రువీకరించిన విత్తనాలు, రసాయనలు, వాడాలని మరియు యూరియా బుకింగ్ యాప్ ప్రక్రియను తెలిపారు, అలాగే ఎరువులను సిఫారసు మేరకు వాడాలని, లోతైనా దుక్కులు చేయాలనీ వివరించారు. పంట మార్పిడి చేయడం వలన కలిగే లాభలను తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప మాట్లాడుతూ రైతులు వరి, పత్తి కాకుండా ఇతర పంటలు, అయిల్ పామ్ పై మొగ్గు చూపాలని తెలిపారు, గ్రామ సర్పంచ్ నాగేంద్ర మాట్లాడుతు వ్యవసాయం అధికారులు చెప్పిన పద్ధతులును అనుసరించి అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు.ఆనంతరం ఆదర్శ రైతు తాటినేని సతీష్ ఆయిల్ పామ్ సాగు లాభాలు ఆయన కొనసాగించిన పద్ధతులు రైతులు అనుసరించాలని అంతర పంటలు మరియు దాని లాభాల గురించి రైతులకు సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయం విస్తరణ అధికారులు కృష్ణ, గుడెబాల్లూరు, కృష్ణ మండల వ్యవసాయం అధికారి, గ్రామ పెద్దలు, మరియు రైతులు పాల్గొన్నారు.



# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకల్లో మాటూరి నర్సయ్య పాల్గొనడం

ప్రజా సేవలో ముందుండే నాయకుడు పొన్నం ప్రభాకర్ అని ప్రశంసలు

**పెద్దపల్లి జిల్లా: మే 8 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

జనహృదయ నేత, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మాటూరి నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరి నర్సయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని కొనియాడారు. రాజకీయాలలో విలువలు, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఆయన ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రోత్సాహం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రవాణా రంగ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచిపెట్టారు. మంత్రికి దీర్ఘాయుష్షు కలగాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# కార్మికులకు చిరు సన్మానం!!

## తెలుగుదేశం పార్టీ నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన కొత్తగుళ్ల శంకర్ జన్మదిన సందర్భంగా నిన్న మర్రికుంట సమీపంలో ఆయనకు చిరు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది అట్లాగే ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మూర్తిని కూడా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి పోరాటాలు చేస్తున్న నాయకుడు, తెలుగుదేశం ఎన్నికల అధికార ప్రతినిధి కొత్త గొల్ల శంకర్ జన్మదిన సందర్భంగా ఈరోజు ఉదయం ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతోసత్కరించడంజరిగింది. అలాగే ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగిగా రిటైర్డ్ అయిన =.ఐ.జ కార్మిక నాయకులు మూర్తి గారిని మర్రికుంట దగ్గర ఉన్న బెల్లం టీ హోటల్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ కార్మికులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నాయిగంటి నరసింహ శర్మ, శివకుమార్, రామస్వామి, నాగరాజు, అశోక్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656